చిన్నకథ

రచన
ఇసుకపల్లి
దక్షిణామూర్తి

ఖాళీ టెంటు అంగి వచ్చిన శారద గదిలో పట్టెపేక ఆడుకుంటున్న రామారావును చూసి ఉక్రోశపడి కళ్ళు నీళ్ళు కొంగుకు తుడుచుకుంటూ లోపలకు వెళ్ళిపోయింది. రామారావు పంచి ఆట పట్టులో ఉన్నాడు. అడ్డాటలో ఆడుకియ్యాలా, మణిలా వెయ్యాలా అన్న సందేహం అతని బుర్రకు వేడెక్కిస్తోంది. అప్పటికే ముప్పై మంది ఆటలయిపోయినాయి అవతలి పార్టీ వాళ్ళకి. ఈ పట్టు వాళ్ళకే పోయిందంటే కొంప మునిగిం నట్టమాటే. దగ్గరవున్న రూపాయి ఖర్చయి పోతుందన్న దిగులు రామారావుకి ఎప్పుడూ లేదు. అది కాస్తా అయిపోతే మళ్ళా ఆడటానికి చేతులో, డబ్బులు ఏమీ వుండవనే భయం బాధిస్తోంది. ఒక్కసారిగా నిర్ణయానికి వచ్చినట్లు ముఖం కందగడ్డలా ఎర్ర చేసుకుని మణిలా చేసేశాడు పక్క చేతిలో జాకీ వుంది. ఆట చెప్పినవాడు ఇంకొకడు. రామారావు కళ్ళ వెంబడినీళ్ళువచ్చినంత పనయింది. చేతిలో ముక్కలు విప్పురున చేలమీద కొట్టేసి, తనతో కలిసి ఆడిన రమణ చేతి కాని ఆటను పరిపరి విధాల నిందించి జేబులో రూపాయి తీసి కింద పడేశాడు.

''ఇంక ఆపేద్దాంరా రామారావ్....'' అన్నాడు కమల ఆట, డబ్బు పోయిందన్న దిగులు వ్యక్త పరుస్తూ.

''ఆట ఆపేద్దాం?.....నీ పొమ్మేం పోయింది'' అంటూ గుంయి మన్నాడు రామారావు. మళ్ళా ఎదురు పార్టీ వాళ్ళలో ఒకడిని ఉద్దేశించి 'ఒరేయ్ అయిదు రూపాయలు అప్పివ్వరా....మళ్ళా పొయంత్రాని కల్లా నీ కిచ్చేస్తాను...'' అన్నాడు.

''ఆరేయ్ తమ్ముడూ.....చిట్లపేక ఆటలో అప్పు వ్యవహారం ఏమీ కుదరదు.... పార్టు కాదు పడాలి....మజా వుండాలి... ఉత్తుత్త ఆటలు కాదు'' అన్నాడతను. రామారావుకు తన ఆనవోయతను ఎలా నిందించుకోవాలో తెలియలేదు. ఎవరన్నా వచ్చి ''వెధవాని.. ఏం పోయే కాలం నీకు....ఈ ఆట లేమిటిరా పోకిరీ వెధవలాగా...అప్పుడే ఇద్దరి పిల్లల తండ్రివి. ఛా.....'' అని నాలుగు తిడితే ఆ తిట్లు వెనకాల తన ముఖం దాచుకుని, ''తను ప్రయోజకుడే గాని ఆ తిట్లకు తాళ లేను'' అని నలుగురికీ అని పించేట్లు ముఖం పెట్టి వెళ్ళిపోవన్న అనిపించింది రామారావుకు.

''ఏం అంత డబ్బు లేకుండా ఏం చేద్దామని వచ్చావురా.....'' అని రమణమీద విరుచుకు పడ్డాడు వున్నట్టుండి.

''నే నేమన్నా డబ్బు తెస్తానని చెప్పానా.... నువ్వే ఆడమని ప్రాణం తీస్తే కూర్చున్నాను...ఎప్పుడు పొమ్మంటే అప్పుడే పోతాను...'' అన్నాడు రమణ.

''పోతావేం.....ఎలా పోతావో నేనూ చూస్తా నుగా ...ఒక క్షణం వుండు.....ఇంకో రెండు ఆటల్లో మన డబ్బు మనకు రాకపోతే అలాగే పోదువుగాని.....'' అంటూ రామారావు విసురుగా లేచి లోపలకు పోయాడు.

శారద వంటింటి గుమ్మం దగ్గర ఖాళీ బాట [illegible] చూస్తోంది. నీళ్ళులేని తెల్ల చేమంతా ఎక్కడో తేలిపోతున్నాయి గాలి సన్నగా కిటికీలోనుంచి, పక్కనే కర్వాలోనుంచి వస్తూ కుంపటిలో నిప్పు రాజేస్తున్నది. గిన్నెలో ఎనరు సొంగిపోతోంది. రామారావు రావటంతోటే శారద పులిక్కునడి లేచి కాలు గోడ కానించి దీనంగా నిలబడింది.

''రెండు రూపాయలు కావాలి....'' అన్నాడు రామారావు ముక్తసరిగా. శారద అలాగే మౌనంగా నిలబడింది

''నిన్నే.....రెండు రూపాయలు కావాలంటు న్నాను వినబడిందా.....'' రెట్టిస్తూ అడిగాడు రామారావు. శారద పక్క గదిలోకి పోయి బొట్టు పెట్టె, తాళం చెవులూ అతని ముందర పడేసి గదిలోకి వెళ్ళిపోయింది.

రామారావు గబగబా బొట్టుపెట్టె తెరిచి గాలించాడు. ఏనాటిదో పాత కానీ వకటి దొర్లుకుంటూ కింద పడింది. అతని ముఖం జేవురించింది. తాళంచెవులు తీసుకువెళ్ళి గదిలో బీరువా తలుపులు అన్నీ బార్లగా తీసి, ఆర, అరా ఒక్కొక్కటిగా గాలించాడు. అంతా శూన్యం. పాత బట్టలూ, అవీను. తలుపులు పెడేలు మని వేసి ''ఊహూ.....అంతవరకూ వచ్చింది....అదేమిటో తేల్చుకుంటానులే.....'' అంటూ గబగబా వాకిట్లో గదిలోకి వెళ్ళిపోయాడు.

''ఏంరా వుండమంటావా...పొమ్మంటావా?'' అంటూ అడిగాడు రమణ.

''పొండి....అంతా పొండి.....ఎందుకు అనవసరంగా....అయిదు రూపాయలు అప్పు గూడా పెట్టేలేని వాళ్ళతో ఆడటం గూడా దండ ...'' అన్నాడు రామారావు.

''అప్పు తీసుకోవటం గొప్ప కాదు....తీర్చగలగాలి.....'' అన్నాడు అతను.

''వెధర, అయిదు రూపాయలు సాయంత్రానికల్లా ముఖాన పారేస్తాను....'' అన్నాడు రామారావు.

''సాయంత్రానికల్లా పారేస్తావేం....ఆకాశం నుంచి ఏమన్నా వూడి పడుతుందా'' అన్నాడు.

''అన్నమాట తప్పేటంత దగుల్బాజీ నేంగాడు. అవసరం అయితే ఆకాశం చీల్చయినా నీ ముఖాన పారేస్తాను.....'' అన్నాడు రామారావు మండి పడుతూ.

''అంత అవసరం ఏ మొచ్చిందిరా ఇప్పుడు....'' అన్నాడు రమణ.

''నువ్వు అవసరంగా వాగావు అంటే బాగుండదు. ముందరే చెపుతున్నా'' అన్నాడు రామారావు. వాగ్వివాదానికి ఇంక తావు లేక పోయింది. అయిదు రూపాయల అప్పుపచ్చింది. మధ్యాహ్నం రెండు గంటలదాకా ఆట సాగింది. ఆటా ఇటూ తిరుగుతున్న డబ్బంతా ఒక పక్కకు చేరింది. రామారావు చేతిలో మళ్ళా పందెం కట్టటానికి డబ్బేమీ లేదు. రామారావు ముఖంలో ఏదో బాధ, క్రోధం, ఆక్రోశం. మండిపడుతూనే వెళ్ళిపోయాడు.

శారద వీడ్కు, ఏడ్చి గదిలో మంచాని కానికుని నిద్రపోయింది. చీట్లాట మొదలు పెట్టేటప్పటికి పిల్ల లిద్దరూ అన్నాలు తిని బళ్ళోకి వెళ్ళిపోయారు. రామారావు గదిలోకి వచ్చి నిద్రపోతున్న శారద వంక చూచాడు. పక్కనే తెరచిన బొట్టు పెట్టె వెల్లకిలా పడివుంది. బీర్వాతలుపులు తెరచినవి తెరచినట్లుగానే వున్నాయి. శారదను లేపటానికి అతనికి మనస్కరించలేదు. అతనిలో ఏదో భయం పొడుపొంది. అంత విసురుగా గదిలోకి వచ్చినవాడు కాస్త వంటింట్లోకి మెల్లిగా పిల్లిలా అడుగులు వేసుకుంటూ పోయాడు. కుంపటిమీద నీళ్ళు మరిగి చల్లారి పోయి వున్నాయి. కింద బొగ్గులన్నీ మసిఅయి పోయి వున్నాయి. దొడ్లోనుంచి కోసిన పొట్లకాయ ముక్కలు పళ్ళెంలో అలాగే వున్నాయి. గూట్లో వున్న గిన్నెలన్నీ కదిలించి చూడాడు. తోమిన గిన్నె లవన్నీనూ. ఎవరింటిదనో పట్టలేని ఆగ్రహం పరవళ్ళు తొక్కింది.

''ఏం అన్నం వండలేదేం''...అంటూ గుంయి మంటూ అరచాడు. శారద కంగారు పడుతూ నిద్రనుంచి లేచి వచ్చింది.

''వాకేం ఇంత సిండాకూడు పెట్టే ఉద్దేశ్యం లేదా కొంపలో...'' అన్నాడు.

శారద ఆతని ముఖంవంక చూచింది. ఆందులో క్రోధం లేదు.

''బియ్యం దొరకలేదండీ... ఎందరిని అడ్రసు యించినా అప్పు పుట్టలేదు....'' అంది.

'నీకోసం దొరికిన అప్పు నాకోసం దొరకలేదేం నన్నలా వేధించుకుతింటావెందుకు... నీలో గూడా ఏదో ఆలోచించిందిలే... చూస్తున్నాగా... తలుచుకుంటే అన్నీ వదలగొట్టేస్తాను. అంటూ అరవటంలో శారద మాటలు వినబడ లేదు ఆతనికి.

'నేను అన్నం తినలేదు... ఎందుకలా నిందిస్తారు...' ప్రశ్నించింది శారద.

'నువ్వు అన్నం తినలా...ఏం...ఏం రోగం వచ్చింది అంట...నేనింకా బ్రతికే వున్నానుగా... అయినా ఎందుకులే...సిడీపీడ కొద్ది రోజుల్లో వదలి పోతుందిలే...!' అంటూ శారదను ఉరిని ఉరిని చూసి కొట్టబోయే వాడిలా ముందుకు చూచాడు.

ఇండొనీసియా ప్రెసిడెంట్ డాక్టర్ సుకర్నో గత 9 వ తేదీన ఢిల్లీనుంచి బయలుదేరి బొంబాయి వెళ్ళినపుడు విమానాశ్రయంలో ప్రెసిడెంట్ ప్రసాద్ వీడ్కోలు

శుభ ఘడియలు

ఆమె ముఖంలో ఏ భావం అతన్ని భయపెట్టిందో వెంటనే వెనక్కుతగ్గాడు. అతని దృష్టి బీరువా మీద వున్న జాడీమీద పడింది.

ఏదో ఒక్కసారి గుర్తుకి వచ్చిన వాడిలా 'అందులో ఏంటీ...ఆ జాడీలోని బియ్యంకాదు... దయ్యంలాగ అలా చూస్తానేం... నాకే బిత్తరు వేద్దామనుకున్నావటే...' అన్నాడు. శారద కాంతం తొలగిపోలేదు. గంభీరంగా అలాగే నిలబడి 'ఆ బియ్యం పిల్లల కోసం...వాటిని కదిలించే అధికారం ఎవ్వరికీ లేదు... ఆ బియ్యాన్ని ముట్టుకోవటానికి వీల్లేదు....' అంది.

'వీల్లేదు...ఈ మాట ఎవరితో అంటున్నావో తెలుసా...నే నెవరినో తెలుసా...' అంటున్న మాటలకు శారద కల్పించుకొని ఏదో ఆనబోయి పళ్ళు పటపట కప్పివుక్కుకొని కళ్ళనెంబడి తెక్కిళ్ళ మీదికి ప్రవాహంగా కారిపోతున్న నీటిని కొంగుతో అద్దుకుంటూ గిరిక్కున గదిలోకి వెళ్ళిపోయింది. రామారావు తలుపు డళేలు మని వినిపించే విధిలోకి వెళ్ళిపోయాడు.

వివాహాలు స్వర్గంలోనే అవుతాయనేవాళ్ళకు నీళ్ళ కుటుంబం ఒక సవాలు. రామారావు శారద మేనమామ కొడుకుట. చేలువిడిచిన మేనమామ అని ఆంటారుగాని అంత దగ్గర బంధుత్వం నిజంగా వున్నట్టు కనిపించదు. రామారావు చెడు తిరుగుళ్ళు, తిరిగేవాడని, పోకిరీవాడని అనుకుంటు న్న లోజాల్లో వెళ్లిచే సేస్తే బాగుపడతాడని పెద్దజనబడేవాళ్ళు కొందరు చేరి వివాహానికి ఏర్పాటు చేశారు. ఈ వివాహం నుతరామూ యిష్టంలేదు రామారావుకు. శారదకు ఇష్టానిష్టాలు తెలియవు. ఆడదై పుట్టింది కాబట్టి ఎవరినైనా వివాహం చేసుకుని ఆళుల్లో పిందిలాగా అణిగిమణిగి వుండాలని పెద్దబాలశిక్షలో ఎప్పుడో చదువుకున్న మాటలు నెమరువేసుకుంటూనే మనస్సును ఆ విషయంలో లగ్నం చేసుకుంది. అందుకునే నవ్వుకుంది. అనే అందంగా వుంటుందని కొందరు, బాగా వుండదని కొందరు అనుకునేవాళ్ళు. అది వారివారి దృష్టిలోపమేమో అనుకోవాలి. స్వర్గంలో అయితే ఇటువంటి యిష్టంలేని పెళ్ళిళ్ళు జరగవని అనుకునే వాళ్ళకి ఆ మాటల్లోని సత్యం ఈ వివాహ సంబంధంతో విచ్చిపోతుంది.

శారదకు యిద్దరు పిల్లలు ఈ నాడు. ఒకటో క్లాసు, మూడోక్లాసు చదువుకుంటున్నారు వాళ్ళిద్దరూ. రామారావుకు ఏ సంగతులూ పట్టవు. తనకు యిష్టంలేకుండా ఈ పెళ్ళి చేసినవాళ్ళకే తన్ను పోషించే బాధ్యత కూడా గట్టిగా వుందని ఆతని దృఢ సంకల్పం. శారద తండ్రి పనూ పోతూ వుంటాడు. ఇంట్లో కావలసిన సరుకులు అవీ తెచ్చి వారం వారం పడేసి పోతూవుంటాడు. ఆతని రాకను రామారావు గుర్తించి గాని అభ్యంతర పెట్టి గాని ఎరుగడు. అందుకని ఆ పరిస్థితి సాగి పోతూనే వుంది. వచ్చినప్పుడల్లా ఆయన ఏదో పది పది హేనూ చేతిలో పెట్టి పోతుంటాడు. అందులోనుంచే రామారావు రెండూ, మూడూ చెల్లించుకుపోతూ, సీట్లు పేకాటలోనో, సాయంత్రం కాఫీలో, సోడాలో, కిళ్ళీలకి వెచ్చిస్తూ ఉంటాడు.

రామారావుకు కోపం కారణాలు ఇంకా చాలా వున్నాయి. వాళ్ళ తాతయ్య ఇంకా బ్రతికే వున్నాడు. అసలు ఆయనే ఈ పెళ్ళి ఏర్పాటు చేసింది, రామారావును బాగు చేద్దామని ప్రయత్నం చేసిందిను. తనేం చెడిపోయాడని తాతయ్య బాగు చేయటానికి ప్రయత్నిస్తాడు అని రామారావుకు ఆగ్రహం. ఆ తాతయ్యగారికి పొలం బాగానే వుంది. పల్లపు పొలం ఎకరం నాలుగు వేలు ఖరీదు చేసేది పదిహేనెకరాలు, మెట్ట పొలం ఒక సలభై ఎకరాలా వుంది. మెట్ట భూమిమీద మిర్చి, జొన్నలాంటి పంటలు వేస్తారు. ఆ ముసలాయనకు ఇవన్నీ కాకుండా హైదరాబాదులోనూ, బెజవాడలోనూ రెండు పెద్ద మేడ లున్నాయి. వాటిమీద లక్షల్లో వందలు ప్రతి నెలా వస్తూనే వుంటుంది. తన డబ్బంతా ఆయన ఏం చేసుకుంటాయి గనక? ఆయన క్రింద నెలకు పదిహేను రూపాయలు గూడా కాదు. మిగిలిం దంతా పట్టీ వ్యాపారం గూడ తిరుగుతుంది. కొత్త మొత్తం చేరూరింది అని తోచగానే ఇంకో ఎకరం పొలం కొనటమో, ఓ ఇంటి స్థలం కొనటమో చేస్తాడు ఆయన. యానా తాతయ్య గదా ఆ డబ్బంతా తన పేరు మీద వ్రాసేసి, ''జాగ్రత్తగా వాడుకోరా అబ్బాయి.....'' అని నాలుగు చల్లని ముక్కలు చెప్పేసి, ఆయన కాస్తా హాయిగా చచ్చిపోతాడా? అని రామారావుకు. అయినా ప్రతిదానికీ హద్దు లుంటాయి అని పుండాలి. ఆ ముసలాయనకు ఇప్పుడు ఎనభై నాలుగు ఏళ్ళు. ఇంట్లో జాబులాయల్ని పెట్టి కూడా తనంతే పెంచేస్తాడు. అంతా పరిసి ఆయనకు ఖర్చుపెడితేనూ రూపాయి బుంబాయె! రామారావు అన్నటానికి వొంత కోపిష్టి తగ్గించుకుంటూ వుంటాడు. పోనీ చావకపోతే ఏదో పోయో! ఆ డబ్బన్నా తన ముఖాన పారేస్తే తనూ పెళ్ళాం ఏ చిలకా గోరింకల్లాగానో, ఇంకో రకంగానో తన తాతయ్య చెప్పినట్లు విని పోయిగా బ్రతుకుదామనే అనుకున్నాడు. అందుకూ తాతయ్య వప్పుకోలేదు. రామారావు మీద ఆయనకు ఎందుకనో కోపంట. రామారావుకు ఆ కారణంమీద వాళ్ళ తాతయ్యను చూస్తే తగలబడిపోతూ వుంటుంది.

ఈ బీరకాయ పీచు చుట్టరికం అంతా ఎందుకు వచ్చిందంటే రామారావుకు పెళ్ళాం తరవునా, తన తరవునా లంత అలగం వున్నా ఆతనికి అవన్నీ అంగట్లో సరుకుల్లాగా అయిపోయినా యన్న విషయాన్ని గుర్తు తెచ్చుకోవటం కోసం.

ఆ లోజ సాయంత్రం గూడా బియ్యం రాలేదు. దారిలో చీట్లపేక స్నేహితులు నిలవేసి పోస్యంకిందట్టి పెడ్డున వాకీ అయిదు రూపాయలు విసిరి వేసింది. ఏదో తెలివిగా సమాధానం చెప్పటాని కోసం తిప్పలుపడి ఇంటికి చేరాడు.

శారద మంచంమీదనే వుంది. పిల్లలు లిద్దరు లాంతరు ముందు కూర్చుని ''తుందుము నేకదరు తమును.....'' అంటూ పద్యం వల్లెవేస్తున్నారు. రామారావు పోపటంతోటే వాళ్ళిద్దరూ పక్క పారిగా లేచి ''నాన్నా...నాన్నా'' అంటూ మీదికి ఎగబడ్డారు. ఈ సందడికి శారద గూడా లేచి వచ్చింది. ''అన్నానికి వస్తారా.....'' అంది శారద.

''బియ్యం ఎక్కడివి.....'' అని అడిగాడు రామారావు. ''ఉన్న బియ్యం జాడీలోని నండే శాను.....రేపటినుంచి పిల్లలకు అన్నమే పెట్టుకుంటారో.....మూర్పే తంపుకుంటారో.... అంతా మీదే.....ఇంక ఇలాగే బ్రతకలేను.... మీరు ఏదన్నా సంపాదించి తెచ్చేదాకా ఈ కొంపలో నేను వక్కమెతుకు ముట్టుకోదలుకోలేదు'' శారద దోరణి చూసి రామారావు ఆశ్చర్య పడ్డాడు.

''మా నాన్నను ఇక్కడికి ఇం కెప్పుడూ రావద్దని చెప్పి పంపేశాను....ఏదో లేచ్చి చెప్పండి.... నన్నిలా చంపుకు తింటూ కెందుకు.....నేను మీ కేం అపకారం చేశాను....ఇంత సంపాదించి పడెయ్యలేనివారు.....ఈ పెళ్ళి ఎందుకు చేసుకున్నారు.....?'' అంటూ కసిగా మాట్లాడింది.

రామారావుకు వాళ్ళ తాతయ్య గుర్తుకు వచ్చాడు. ఏం తాతయ్యమనుకుని ఉద్యోగాలు చేసి సంపాదించా డేం? అక్కడా అక్కడా దస్త్రవేలాలు వ్రాసి, తాకట్టు మీరు పనులుచేసి సంపాదించిన డబ్బేటగా అది! తను న్యాయంగా బ్రతుకుదామనుకుంటే వీళ్ళందరికీ ఉక్రోషం ఎందుకు? రామారావుకు తనపరి ఎవరిమీదా కోపం రాలేదు. శారదమీద అసలు ఆగ్రహం అంతా తిరిగింది. సంపాదించి పెట్టలేనివాడు పెళ్ళి ఎందుకు చేసుకున్నానని ప్రశ్నిస్తుంది తను? తను ఏం సంపాయించి పెట్టిందని నామీద విరుచుకుపడుతుంది? ఆ మాటే అడిగేశాడు.

''ఏం ఇవ్వాళ.....ఏ మొచ్చిం దేమిటి...నువ్వు సంపాయించిం దంతా పాడయిపోతున్నట్లు గొంతంతా చించుకుంటా వెందుకు?'' అన్నాడు. శారద ముఖం వివర్ణమై పోయింది. ఆమె ఆశ్చర్యానికి అంతులేదు.

''నేను సంపాదించాలా.....మగజన్మ ఎత్తినవాడివన్నా ఆ మాట అంటాడా'' అనుకుంది. రామారావు సమాధానంకోసం ఎదురు చూస్తూనే వున్నాడు.

''నేనూ సంపాదించాలనే కదూ మీ రన్నది.... రేపటినుంచి ఎవరింట్లోనన్నా అంట్లు తోమటానికి పోతాను....మీరు గూడా ఎక్కడన్నా మట్టితట్టలు మోయండి....చివరికి మన పరువు అట్లా బయట పడాల్సి వచ్చేట్టుగానే వుంది.... ఎంతకాలమని ఇలా నోరు నొక్కుకుని ఇద్దే పోనూ.....అరి భగవంతుడా....'' అంటూ ఇంట్లోకి పోయింది శారద.

పిల్లలిద్దరూ రామారావు చుట్టు చేరి పూరికే అలా గోంచేస్తున్నారు. రామారావు వాళ్ళిద్దర్ని బుజ్జగిస్తూ అమ్మ ఏమిటిరా అలాగంటూ వుంటుంది అన్నాడు. మూతిముడుచు చదువుకున్న పుస్తకాలు కొంచెం ధైర్యం చేసుకొని ''ఇందాక నన్ను కొట్టింది నాన్నా...'' అంటూ ఎక్కిళ్ళు పోవుచు మన్నాడు. ఒకటో క్లాసు కుర్రవాళ్ళ అన్నయ్య ఏడవటం చూసేటప్పటికి ఉండబట్టలేక పోయాడు. వాడు గూడా బిగ్గరగా ఏడవటం మొదలు పెట్టాడు. రామారావు వాళ్ళిద్దర్నీ వదలి వంటింట్లోకి పోయి ముఖభంగం భోజనంచేసి వచ్చాడు.

గదిలో మంచం మీదకు చేరుతూ ''ఎందుకు శారదా! నామీద అంతకోపం'' అంటూ ఎంతో బుజ్జగింపుగా అడిగాడు. శారదకు పోయిం దేమీ లేదు. అట్టడుగున్న ఏం సమస్యో వుంటే ''మీ రేమన్నా ఉద్యోగం చెయ్యకూడదూటండీ...'' అంటూ అంత కంటే ఆ సమయంలో మాటాడేది శారద.

''ఏంచెయ్యను శారదా...ఉద్యోగం అంటూ ఇప్పుడేం చేసేది చెప్పు నంజీ పిల్లు దగ్గరకు వస్తున్నాం...'' అన్నాడు. శారదకు ఏం చెప్పటానికీ తోచలేదు. ''అవున్లెండి...అవున్లెండి...'' అంటూ గొణిగింది. మళ్ళా మరుక్షణంలోనే ఏదో ఆలోచన మెరుపులాగా తోచింది.

ఇప్పుడేమంత పాడ్డ పోయింది గనక, లక్ష్మీపతిగారి యియ్యపు ఫ్యాక్టరీలో ఏదో చేనేజరు ఉద్యోగం వుంది టండీ. నిన్న మా నాన్న వచ్చి నప్పుడు చెప్పారు. అక్కడికి వకసారి పోయి రారాదూటండీ? అంది శారద. కాసేపు ఆలోచిస్తాను లే... అన్నాడు రామారావు. శారద ఖలవంతం చేసింది. రామారావు మొదట అయిష్టపడ్డా పోనీ కారణంగానో వుస్తున్నట్టుండి ప్రసన్నత ముఖంతో వెళ్ళి పోయాడు. శారద మనసులో ఎన్నో మొక్కులు మొక్కుకుంది.

రామారావు పదైనా తిరిగి రాక పోయే టప్పటికి శారదకు ఏమిటో మనసులో కెలికినట్లయింది. పిల్ల లిద్దరూ నిద్రపోతున్నారు గుర్రు పెట్టి. ఏమిటో పని ఉన్నట్టు వంటింట్లోకి పోయి సామాన్లు అక్కడక్కడా సర్ది కానీ మంచి నీళ్ళు తాగివచ్చి పడుకుంది. నిద్ర పోవాలనే ప్రయత్నమే లేదు. గడంతా చీకటి చీకటిగా కనబడింది. బీర్వాతలుపులుతీసి బట్టలు అవీ సర్దింది. అప్పటికీ రామారావు రాలేదు. చూస్తుండగానే గడియారం పదిన్నర చూపెట్టుతోంది.

అనుకు ఎందుకో నళ్ళు జలదరించి నట్టు యింది. మళ్ళా బీరువా తెరిచింది. ఇందాక వాళ్ళ నాన్న ఇచ్చిన పది రూపాయలు కాగితం కనపడలేదక్కడ. నళ్ళు జల్లుమంది. అదంతా గబగబా గాలించింది. ఎక్కడా కనపడ లేదు. ఆ కంగారులోనే ఎవరినో దొంగను వెతుకుతున్నట్లు ఇల్లంతా తిరుగాడింది. వాకిట్లో పెద్ద గదిలో రామారావు ఫోటో కన బడింది.

ఈ కంగారులో వాకిట్లో పోస్టుమాన్ అరుపు వినబడనే లేదు. అతను తలుపు దబదబా బాదాడు. టెలిగ్రాం వచ్చింది ఎక్కడి నుంచో.

ఆ మాట తెలుసుకోవటంతోనే విరుచుకు పడిపోయినంత పనయింది. అసలే కంగారుతో వున్న శారదకు సంతకం పెట్టి కాగితం తీసుకుంది పోతున్న పోస్టుమాన్‌ని పిల్లా పిలిచి.

''ఇదిగో అబ్బీ వారు... లక్ష్మీపతిగారి ఫ్యాక్టరీలో వుంటారు. కొంచెం పిలుచుకు వచ్చు బాబు పుణ్యం వుంటుం. మళ్ళీ టెలిగ్రాం వచ్చిందని చెప్పే వున్నీ. అసలే ఆయన పిరికి..'' అంటూ వణికిపోతూ ఎంతో దీనంగా చెప్పింది. అతను కొంచెం మంచివాడు లాగానే వున్నాడు ''అలాగే శెండి'' అంటూ సైకిలు మీద రివ్వున వెళ్ళి పోయాడు.

కనురు చించకుండా అక్కడే నిలబడింది శారద రామారావు వచ్చేటంత వరకూ. రామారావు చీట్ల పేక కలుపుకుంటూ వచ్చాడు టెలిగ్రాం హడావుడిగా అందిచ్చింది శారద. రామారావు కంగారు పడుతూ చీట్లపేక జేబులో మీద టెలిగ్రాం తీసి చదువుకున్నాడు. అతని ముఖంలో ఏదో భావం తళుక్కున మెరసింది. శారద ఆ భావాన్ని గుర్తించలేక పోయింది.

''ఏమయిందండీ....'' అంటూ అరిచింది.

''తాతయ్య చచ్చి పోయాడుట...? కొయ్యలాగే నిలబడి అన్నాడు.

''అయ్యో తాతయ్యగారా? '' అంటూ మెల్లిగా కూని రాగాలు తీస్తూ కూలబడి పోయింది. ఆ గాభరాలో పోయిన పది రూపాయలు గురించి అడగటమే మరచి పోయింది. మళ్ళీంత తాతయ్య పోయిన తర్వాత ఈ రెండు సంటుల పీల్లాటంతో పోయిన పది రూపాయలు గురించి అన్నే చెబుదు'' అనుకున్నారు. రా.. రా.. ఉద్యోగం వంగల ఉపగానని లోపలే తొలుచు. ఇదా ఉద్యోగం అవసరం పిం వుందేమే.....అనుకున్నాడు రామారావు.

(మిగతా 6 వ పేజీలో)

సహకార రంగంలో నవచైతన్యం ఆవశ్యకత

సహకార పద్ధతులలో వ్యవసాయం భారత దేశానికి తగునా తగదా అనే ప్రశ్నకు అనేకమంది అనేక విధాలుగా సమాధానాలు చెబుతున్నారు. ఈ భేదాభిప్రాయం చైనాకు వెళ్ళిన పరిశీలక సంఘ ప్రతినిధులతో ప్రారంభమై చివరకు 1957 సెప్టెంబరులో, కొత్త ఢిల్లీలో జరిగిన జాతీయాభివృద్ధి సంఘ స్థాయిసంఘంవారి నిర్ణయంలో ఒక దారికి వచ్చింది. పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ మొదలు పలులో పని చేసే రైతు వరకు యీ విషయం మీద స్పష్టంగా అభిప్రాయాలను వెలిబుచ్చారు. రాష్ట్రమంత్రులు, అఖిల భారత కాంగ్రెస్ వర్కింగ్ కమిటీసభ్యులు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ, శ్రీనగర్‌లో

శ్రీ
ఓగిరాల
వెంకట సుబ్బారావు

జరిగిన జాతీయ వ్యవసాయ పరిషత్ మహాసభ. ఒకటేమిటి, ఒకటేమిటి సర్వులు సమగ్రంగా అభిప్రాయాలను వ్యక్తీకరించారు. ఇతే, భారత ప్రధాని పండిట్ నెహ్రూ ఒక్కరే మొదటినుంచి చివరివరకూ భారతీయ వ్యవసాయ విధానం సహకార పద్ధతులలో నడవాలని పట్టుపడుతున్నారు. ఆ విధానం ఒక్కటే యీ దేశ వ్యవసాయానికి, ఆర్థిక, సాంఘిక జీవిత విధానానికి లక్ష్యం అని గట్టిగా నమ్మివున్నారు. ఒకప్పుడు ఆయన కూడా వ్యక్తిగత వ్యవసాయ కృషి, సహకార వ్యవసాయ కృషిగా మారాలనే అభిప్రాయం కలిగివున్నా, యెదటి వాదాన్ని కూడా పూర్తిగా విని, సాధ్యాసాధ్యాలను, మంచి చెడ్డలను పూర్తిగా పర్యాలోచించి యావద్భారతంలో ఒకేసారి అమలుజరిపే దానికన్నా ప్రయోగాత్మకంగా గ్రామదానం యివ్వబడినచోట్ల కొత్త సాగుచేయబడిన భూములలోను సహకారసేద్యం ప్రయత్నించి చూడవచ్చునని అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. మరిన్ని సహకార సేవ్యానికి యోటువంటి లక్షణాలుండాలో కూడా వివరించారు. మనకు సమష్టి సేవ్యమే శాయశ్శివదని, సూటిగా చెప్పాలంటే సహకార వ్యవసాయ సంఘం సాధ్యమైనంత చిన్నదిగా—అనగా, ఒకటో, రెండో, మూడో గ్రామాలకు మాత్రమే పరిమితమై వుండాలని, అలా విస్తాటు చెయ్యడంవల్ల గ్రామస్థులు ఒకరి కొకరు తెలుసుకోడానికి యేక కుటుంబంగా కలిసి పనిచెయ్యడానికి వీలౌతుందని శ్రీ నెహ్రూ అన్నారు. సాధ్యమైనంత విస్తృతంగా యేర్పడడమే సహకారసంఘ ఆదర్శం కావాలన్నారు. ప్రభుత్వం జోక్యం అతిగా పనికిరా దన్నారు. సంఘం పెద్దదైన కొద్దీ, పరస్పర పరిచయం, ఒకరి నొకరు తెలుసుకోవడం తగ్గుతుం దన్నారు. సహకార సంఘాలలో ప్రజలే స్వంతంగా తమ పనులను తాము చేసుకోగల్గా అన్నారు. సహకార సమష్టి కృషి శాసనరీత్యా ప్రజలపై రుద్దడానికి వీలులే దన్నారు. ఆచరణద్వారా చేసి చూపిస్తూ ఒక్కొక్క అడుగే ముందుకు వేస్తూ పురోగమించాలన్నారు.

ఇంతవరకు సహకారోద్యమమంటే పరపతి ఉద్యమంగానే యీ దేశంలో చలామణీ అయిపోతోంది. అదేనా అదీ దూరం సాగలేదు. ముందు ముందు సేవా సంఘాలు అమలులోకి రావాలి. పశువులు పిత్తనాలు పనిముట్లు, అమ్మకం వ్యాపారం మొదలైన పనిపాట లన్నీ అని చేపట్టి రైతాంగానికి సాయపడాలి.

ఇంతవరకు మన రాష్ట్రంలో పిల్ల లేబరు సంఘాలని, ఆధునిక పద్ధతులలో వ్యవసాయ సంఘాలని యెన్నెన్నో రకాల వ్యవసాయ సంఘాలు పనిచేస్తున్నాయి. అయితే, వీటిలో చాల సంఘాలు నిర్వహణా జాగుస్పష్టీకరణగాను, నిరుత్సాహకరంగాను వున్నదని చెప్పకతప్పదు. ఈ సంఘాలకు ప్రభుత్వం యెన్నో సౌకర్యాలనుకూడా యిస్తోంది. ఆ పదుపాయాలు కూడా అక్కడక్కడ దుర్వినియోగం అవుతున్నాయి. నివేదికలలో మనం చూసే అంశాలు, నాటి నిజస్థితికి అట్టే పొలిక వుండదు. దీనికి కారణం సభ్యులలో సహకార భావం కరువై పోవడం. ఉమ్మడి జీవనం, సమష్టి కృషి పోస్యస్పదంగా పరిణమించడం. వ్యవసాయ పదుపులకని తెచ్చిన మొత్తాలను అన్యథా వెచ్చించడం, తెచ్చిన అప్పులను తీర్చక పోవడం. ఈ లక్షణాలు యిప్పుడు పనిచేస్తున్న సంఘాలలో సభ్యులగా వున్నవారికి ఒక్కొక్కరికే గాదు. గర్భదరిద్రంలో మండి, సమష్టి లాభాలను గ్రహించలేని ప్రతివారికీ అస్తివిత్తే వున్నాయి. అంతే కాకుండా, యీ సంఘాలను నిర్వహించే కొందరు కార్య నిర్వాహకులలో అనీతి వర్తన కూడా తమ యిత్తడంవల్ల సంఘాల అప్పులు దుర్వినియోగం అవుతూ వచ్చాయి. ముందు ముందైనా యీ అవలక్షణాలు జీడిపాగురువలె లుకర సంఘాలకు వ్యాపించకుండాపరిమితమై వుండేటట్టు జాగ్రత్త పడటం అవసరం. అనగా, పూర్తిగా సహకార సైతాళికులు కావాలి.

ఇందు నిమిత్తం ప్రతి వ్యవసాయ సంఘానికి శిక్షణ పొందిన వ్యాంకు సూపరువైజరు సహాయం అందుబాటులో వుండాలి. ప్రతి వ్యవసాయ క్షేత్రానికి గాని చేరువలో వుంటే కొన్ని క్షేత్రాలకు ఉమ్మడిగా కాని, ఒక ప్రచారక యూనిట్‌ను యేర్పాటు చేయకోవాలి. సహకార ప్రబోధం వినోదాత్మకంగా కార్యక్రమంతో జోడించి నిర్వహింపబడుతూ నిత్యం సభ్యులకు ప్రబోధం చేస్తూ వుండాలి. ఆధునిక యంత్రాలు పనిముట్లు, తురువులు మొదలైనవాటి వాడ

లోటస్ బ్రాండ్
సేమియాలు
పరిశుద్ధమైన మైదాతో పారిశుద్ధ్య పద్ధతిలో తయారుచేయబడినది.
1 పౌండ్, ½ పౌండ్, 10 ఫలాలు, 5 ఫలాలు, 2½ ఫలాల
ప్యాకెట్లలో బోకుగానూ, బిల్లరగానూ దొరకును.
వివరములకు:
లోటస్ వెర్మిసెల్లి కంపెనీ